## ఎఫ్ఐఆర్ నంబర్ అడగడం దారుణం

సిద్దిపేట టౌన్, డిసెంబర్ 29: కాంగ్రెస్ నాయకులవి కల్లబొల్లి మాటలు అని, సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ఉద్యమకారులను అపహాస్యం చేస్తున్నారని సిద్దిపేట జిల్లా నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు యాద నరేందర్ మండిపడ్డారు. ప్రజాపాలన పేరుతో తెలంగాణ ప్రజలను రేవంత్‌రెడ్డి పరిహాసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభయహస్తం దరఖాస్తుల్లో ఉద్యమకారుల ఎఫ్ఐఆర్ నంబర్ అడగడం దారుణమన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల్లో 60 అనుమానాలు ఉన్నాయని, ప్రజలకు అర్థంకాక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ అన్ని వర్గాల సంక్షేమానికి గొప్ప పథకాలను అమలు చేసిందని గుర్తుచేశారు.

## విద్యార్థులకు అభినందన

సిద్దిపేట టౌన్, డిసెంబర్ 29: సిద్దిపేటలో జరిగిన ఇంటర్ స్కూల్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో సెయింట్ జాన్స్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభను చూపి మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ మేరకు ప్రిన్సిపాల్ రీవల్ అనితాసుధీర్ విజేతలను అభినందించారు.

## బడికి మైక్‌సెట్ బహూకరణ

మిరుదొడ్డి, డిసెంబర్ 29: మండల పరిధిలోని రుద్రారం ప్రాథమిక పాఠశాలకు మండల కేంద్రమైన మిరుదొడ్డి టౌన్‌కు చెందిన 1990-1991 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు శుక్రవారం రూ.25 వేలు విలువ చేసే మైక్ సెట్‌ను పాఠశాలకు బహూకరించారు. కార్యక్రమంలో మల్లేశం, జాకీర్, రాజిరెడ్డి, చంద్రశేఖర్, ముత్యం, రవి పాల్గొన్నారు.

## స్పోకెన్ ఇంగ్లిష్ పుస్తకాల పంపిణీ

గజ్వేల్, డిసెంబర్ 29: లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలో శుక్రవారం విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లిష్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షుడు నేతి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు శ్రద్ధతో బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం పాఠశాలల్లో అన్ని రకాల వసతులు సమకూర్చుతున్నదని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాఠశాల హెచ్ఎం కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు సత్యనారాయణ, అర్జున్, క్లబ్ సభ్యులు అజయ్, ఎల్లం, రాజు, నాగేందర్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల అందజేత

అక్కన్నపేట, డిసెంబర్ 29: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే పది విద్యార్థులకు శుక్రవారం ధరావత్ జుమ్లానాయక్ జ్ఞాపకార్థం అతని కుమారుడు ధరావత్ తిరుపతినాయక్ పరీక్ష ప్యాడ్లను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, రాజేంద్రప్రసాద్, చిత్తరంజన్, రవికుమార్, జగమాల్, శ్రీరామ్, నాయకులు గుగులోతు అర్జున్‌నాయక్, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు దుప్పట్ల పంపిణీ

సిద్దిపేట టౌన్, డిసెంబర్ 29: సిద్దిపేట అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కూలీలకు శుక్రవారం ఈశ్వర్ చరణ్ సహకారంతో దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ ఆత్మారాములు మాట్లాడుతూ.. చలితీవ్రత దృష్ట్యా తమవంతు సహకారంగా దుప్పట్లు అందించామన్నారు. కార్యక్రమంలో సోమ వనజ, ప్రభాకర్, అంతయ్య, శివకుమార్, వెంకటేశం, చంద్రయ్య, ధనుంజయ్ పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

ములుగు, డిసెంబర్ 29: జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ నూతన క్యాలెండర్‌ను బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్‌కుమార్ ఆవిష్కరించారు. శుక్రవారం మండల పరిధిలోని వంటిమామిడిలోని డీసీసీ బ్రాంచ్ కార్యాలయంలో 2024 క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించి వాటి ప్రతులను బ్యాంక్ సిబ్బందికి, కస్టమర్లకు అందజేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ అధికారి నర్సింలు, పీఏసీఎస్ సీఈవో రమేశ్‌బాబు, బ్యాంక్ సిబ్బంది శ్రావణి, స్వరూప, అశోక్ ఉన్నారు.

## ఆలయ పనులకు భూమిపూజ

చేర్యాల, డిసెంబర్ 29: మండలంలోని నాగపురి శివారులో నల్లపోచమ్మ ఆలయ పునఃనిర్మాణ పనులకు శుక్రవారం ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, సర్పంచ్ బండకింది సంతోషీకరుణాకర్‌తో కలిసి భూమిపూజ చేశారు. దాతల సహకారంతో ఆలయాన్ని నిర్మిస్తామన్నారు.

## నేడు ఎమ్మెల్యే 'పల్లా' పర్యటన

మద్దూరు(ధూళిమిట్ట), డిసెంబర్ 29: మద్దూరు మండలంలోని సలాఖపూర్, ధూళిమిట్ట మండలంలోని బైరాన్‌పల్లి గ్రామాల్లో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పర్యటించనున్నట్లు మద్దూరు ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల్లో జరిగే ప్రజాపాలన గ్రామ సభల్లో పాల్గొంటారని, ఎమ్మెల్యే పర్యటనను బీఆర్ఎస్ శ్రేణులు విజయవంతం చేయాలని కోరారు.

# కొనసాగిన ప్రజాపాలన

*రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన కార్యక్రమం జిల్లాలో రెండోరోజు శుక్రవారం కొనసాగింది. ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా ప్రజల నుంచి అభయహస్తం దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. గ్రామ, వార్డు సభల వద్ద దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. దరఖాస్తు చేసుకునేందుకు జనవరి 6వరకు అవకాశం ఉన్నదని, దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయని, ఎవరూ ఆందోళన చెందొద్దని అధికారులు సూచిస్తున్నారు. కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పలు గ్రామాలు, పట్టణాల్లో కొనసాగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ఉన్నతాధికారులు పరిశీలించి పలు సూచనలు చేశారు.*

*- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, డిసెంబర్ 29*



హుస్నాబాద్‌రూరల్: మీర్జాపూర్‌లో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి



గజ్వేల్ అర్బన్: పరిశీలిస్తున్న ఉమ్మడి మెదక్ జిల్లా నోడల్ అధికారి సంగీతాసత్యనారాయణ



తొగుట: బండారుపల్లిలో ప్రజా ప్రతినిధులు, అధికారులు



హుస్నాబాద్‌టౌన్: దరఖాస్తుల స్వీకరణ



చేర్యాల: దరఖాస్తులు ఇస్తున్న ప్రజలు



కొండపాక(కుకునూరుపల్లి): మాట్లాడుతున్న ఆర్డీవో



అక్కన్నపేట: మాట్లాడుతున్న డీపీవో దేవిక దేవి

# గృహప్రవేశానికి వినోద్‌కుమార్

కోహెడ, డిసెంబర్ 29: మండలంలోని వరికోలు గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు రాజిరెడ్డి నూతన గృహప్రవేశానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ హాజరయ్యారు. కార్యకర్తలను యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడినుంచి వరికోల్ సర్పంచ్ కోయ్యడ చంద్రకళ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శనివారం కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమాలలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పేర్యాల రవీందర్‌రావు, నాయకులు ఆవుల మహేందర్, తిప్పారపు శ్రీకాంత్, పొన్నాల లక్ష్మణ్, మంద సురేశ్, పోలవేని కుమారస్వామి పాల్గొన్నారు.



కార్యకర్తలతో మాట్లాడుతున్న వినోద్‌కుమార్

# రామయ్య అక్షింతల శోభాయాత్ర



శోభాయాత్రలో మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్‌చైర్‌పర్సన్, విశ్వహిందూ పరిషత్ నాయకులు, భక్తులు

హుస్నాబాద్, డిసెంబర్ 29: అయోధ్యలో రాములోరి అక్షింతల శోభాయాత్రను శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకట్, విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షుడు చందుపట్ల నాగరాజు హాజరయ్యారు. జనవరి 15వ తేదీ వరకు ఇంటింటికీ అయోధ్య రామయ్య అక్షింతలను అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, నాయకులు లక్కిరెడ్డి తిరుమల, తోట స్వరూప, కోమటి సత్యనారాయణ, మాడిశెట్టి హేమలత, వడ్డెపల్లి అరుణ, రాగి కవిత, బల్లు సంపత్, కనపర్తి సత్యనారాయణ, దొడ్డి శ్రీనివాస్, అశోక్, బత్తుల శంకర్‌బాబు, వీరాచారి, రాంప్రసాద్, రాజేందర్, అరుణ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

## అయోధ్యకు కోటి 16 లక్షల రామనామాలు

గజ్వేల్, డిసెంబర్ 29: అయోధ్య రామ మందిరంలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠకు అయోధ్య ట్రస్టు వారికి కోటి 16లక్షల లిఖిత రామనామాలను శుక్రవారం రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు రామరాజు రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అయోధ్య ట్రస్టు జిల్లా అధ్యక్షుడు ఆకుల నరేశ్‌బాబుకు అందజేశారు.

## నేడు మల్లన్న జాతరపై సమీక్ష

చేర్యాల, డిసెంబర్ 29: కొమురవెల్లిలో తోటబావి ప్రాంగణంలో జనవరి 7న జరిగే మల్లన్న కల్యాణంతోపాటు మూడు నెలల పాటు జరిగే మల్లన్న జాతరపై శనివారం సాయంత్రం 4 గంటలకు కొండపాక మండలంలోని దుద్దెడ మినర్వా హోటల్‌లో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ సమావేశానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. అలాగే కొమురవెల్లి మండలంలోని రసూలాబాద్, చేర్యాల మండలంలోని చుంచనకోట, ముస్త్యాల గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

## సముద్రాలలో 'వికసిత భారత్'

కోహెడ, డిసెంబర్ 29: మండలంలోని పెద్ద సముద్రాల, వెంకటేశ్వర్లపల్లి గ్రామాల్లో శుక్రవారం బీజేపీ నాయకులు వికసిత భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పిల్లి మాధవి, తోట భాగ్యలక్ష్మి, ఎంపీటీసీలు పూల విజయ, ఖమ్మం స్వరూప్, వికసిత్‌భారత్ నోడల్ ఆఫీసర్ వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌తో కాంగ్రెస్ నేత వాగ్వాదం

నారాయణరావుపేట, డిసెంబర్ 29: మండలంలోని గుర్రాలగొంది గ్రామంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో విధులు నిర్వర్తిస్తున్న ఎంపీడీవో మురళీధర్ శర్మ ప్రజాపాలన శిబిరం వద్దకు తాను వచ్చినా ఎంపీడీవో చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నాడని కాంగ్రెస్ నాయకుడు పూజల హరికృష్ణ వాగ్వాదానికి దిగాడు. దీంతో అక్కడున్న సర్పంచ్ ఆంజనేయులు ఎంపీడీవోను అలా అనడం సరి కాదు అంటూ హరికృష్ణను వారించేందుకు ప్రయత్నించగా, ఇద్దరి మధ్య కాసేపు వాగ్వాదం జరిగింది. దీంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసులు కలుగజేసుకొని ఇద్దరిని శాంతింపజేశారు.

## రైతులకు పెట్టుబడిసాయం అందించాలి

అక్కన్నపేట, డిసెంబర్ 29: పెట్టుబడి సాయం కోసం రైతులు ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం వెంటనే రైతుల ఖాతాల్లో నగదు చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు శుక్రవారం ప్రకటనలో కోరారు. కేసీఆర్ ప్రభుత్వంలో గతేడాది రైతుల ఖాతాల్లో ఈ సమయానికి రైతుబంధు సాయం పడిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత డిసెంబర్ 9, 11 తేదీల్లో రైతుల ఖాతాల్లో నగదు జమచేస్తామని చెప్పి ఇప్పటివరకు రైతుబంధు వేయలేదని ఆరోపించారు. దీంతో రైతులు పెట్టుబడి కోసం అప్పు చేసే పరిస్థితి వచ్చిందన్నారు.

## గురుకుల పాఠశాలలో ప్రవేశాలు

చేర్యాల, డిసెంబర్ 29: చేర్యాల పట్టణంలోని సాంఘిక సంక్షేమ(బాలుర) గురుకుల పాఠశాలలో ఐదో తరగతి 2024-25 విద్యాసంవత్సరం ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అశోక్‌బాబు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ప్రవేశం కోసం http:tgtwgurukulam.telangana.gov.in లేదా http:/mjptbcwreis.telangana.gov.inలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## పుస్తెమట్టెలు అందజేత

మర్కూక్, డిసెంబర్ 29: మండలంలోని పాములపర్తికి చెందిన నవ వధువు చెక్కలి ప్రత్యూష వివాహానికి బీఆర్ఎస్ యువనేత, మండల పరిషత్ అధ్యక్షుడు తాళ్ల పాండుగౌడ్ అండగా నిలిచారు. తన సొంత ఖర్చులతో పుస్తెమట్టెలను తయారుచేయించి శుక్రవారం నాయకులతో కలిసి వధువు ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సుధాకర్, యాదగిరి, శ్రీనివాస్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.